**301 వ అధ్యాయం**

# ٣٠١ - بَابُ النَّهْيِ عَنِ التَّكَلُّفِ وَهُوَ فِعْلُ وَقَوْلُ مَا لا مَصْلَحَةَ فِيهِ بِمَشَقَّةٍ

# 'తకల్లుఫ్' చేయరాదు. తకల్లుఫ్ అంటే మాటల్లో, చేతల్లో అనవసరంగా ఇబ్బంది పడిపోవటం అని భావం

قَالَ اللهُ تَعالى: ﴿قُلْ مَآ أَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَآ أَنَا۠ مِنَ ٱلْمُتَكَلِّفِينَ﴾ [ص: ٨٦].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ప్రవక్తా! వారితో ఇలా అను, "నేను ఈ ధర్మ ప్రచారానికి మీ నుండి ఎటువంటి ప్రతిఫలాన్నీ కోరను, నేను లేనిపోని వాటిని కల్పించేవాణ్ణి కాను." *(సాద్:86)*

١٦٥٧ - وَعَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نُهِينَا عَنِ التَّكَلُّف. رَوَاهُ البُخَارِي.

1657. హజ్రత్ ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని అనవసరంగా ఇబ్బంది పడిపోవటాన్ని వారించారు. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని ఏతిసామ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

వేషభాషల్లో లేనిపోని డాబుని, బింకాన్ని ప్రదర్శించటం, అతిథి మర్యాదల కోసం అవసరానికి మించి డబ్బు ఖర్చుపెట్టటం, రకరకాల వంటకాలు తయారు చేయించటం మొదలగు పనులన్నీ కూడా తకల్లుఫ్ (అనవసరంగా ఇబ్బంది పడిపోవటం) క్రిందికే వస్తాయి. కనుక లేనిపోని ఆర్భాటం ప్రదర్శించటం, అనవసరంగా ఇబ్బందిపడిపోవటం తీవ్రంగా గర్హించదగినది. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే నేడు మన ముస్లింలు తకల్లుఫే తమ ఆనవాలు అయినట్లు విందుభోజనాల్లో దుబారాగా డబ్బు ఖర్చుపెడ్తున్నారు. దైవం అటువంటివారికి సద్బుద్ధిని ప్రసాదించుగాక!

١٦٥٨ - وَعَنْ مَسْرُوقٍ قَالَ: دَخَلْنَا عَلَى عَبْدِ اللهِ بْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ: يَا أَيُّهَا النَّاسُ مَنْ عَلِمَ شَيْئاً فَلْيَقُلْ

1658. హజ్రత్ మస్రూఖ్ (తాబయీ) కథనం: మేము అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) దగ్గరికి వెళ్ళినప్పుడు

بِهِ، وَمَنْ لَمْ يَعْلَمْ، فَلْيَقُلْ: اللهُ أَعْلَمُ، فَإِنَّ مِنَ الْعِلْمِ أَنْ تَقُولَ لِمَا لَا تَعْلَمُ: اللهُ أَعْلَمُ. قَالَ اللهُ تَعَالَى لِنَبِيِّهِ ﷺ: ﴿قُلْ مَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَا أَنَا مِنَ الْمُتَكَلِّفِينَ﴾ رواهُ البخاري.

ఆయన మాకు ఇలా ఉపదేశించారు: ప్రజలారా! ఎవరికయినా ఏదయినా విషయం తెలిస్తే వారు దాన్ని వివరించాలి. తెలియకపోతే 'అల్లాహు ఆలము' (వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు) అని అనాలి. ఎందుకంటే తెలియని విషయం గురించి 'అల్లాహు ఆలము' అని అనటమే విజ్ఞత. దేవుడు తన ప్రవక్తకు ఇలా పురమాయించాడు: "ప్రవక్తా! వారితో ఇలా అను, నేను ఈ ధర్మ ప్రచారానికి మీనుండి ఎటువంటి ప్రతిఫలాన్నీ కోరను, నేను అనవసరంగా ఇబ్బందిపడిపోయేవాణ్ణి కూడా కాను." *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని తఫ్సీర్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

తమకు తెలియని విషయం గురించి ఊహలు అంచనాలతో మాట్లాడటం కూడా ఒక విధంగా అనవసరంగా ఇబ్బంది పడిపోవటమే కదా! అందుకని అవసరం లేని పక్షంలో అలాంటి ఊహాజనితమైన మాటలకు దూరంగా ఉండటం మంచిది. అలాగే పండితులు కూడా తమకు తెలియని విషయాల గురించి ప్రశ్నలు అడగటం జరిగినప్పుడు డొంక తిరుగుడు మాటలు చెప్పకుండా స్పష్టంగా తమకు తెలియదనే చెప్పాలి. తమకు తెలియదని చెప్పటం కూడా విజ్ఞతకు నిదర్శనమే. కనుక తమకు తెలియనిదే, తాము పరిశోధించనిదే దేని గురించీ ఫత్వాలు జారీ చేయకూడదు. స్వంత అభిప్రాయాలు వెలిబుచ్చకూడదు.